# దేవుని యొక్క ప్రేమ పూర్వక కృప

**ప్రార్థన :** పరలోకమందున్న మా తండ్రీ పిల్లలు నీ ప్రేమగల కృపను గుర్తించడానికి మరియు దాని గొప్ప తనాన్ని ప్రశంసించడానికి ఈ అధ్యయనం సహాయపడేలా చేయండి.

పిల్లల నేపథ్యం మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**1. తప్పిపోయిన కుమారుని కథను చెప్పండి లేదా చదివి వినిపించండి, లూకా 15:11-32.**



వీలైతే ఒక పెద్ద అబ్బాయి / అమ్మాయిని మిగిలిన పిల్లలకు కథ చెప్పడానికి సిద్ధపర్చండి.

అయితే కథ చెప్పడానికి ముందు, ఒక యువకుడు తన తండ్రి క్షమిస్తే ఎంత ఆశ్చర్యపడ్డాడో వివరించడమే ఈ కథ ఉద్దేశమని వారికి చెప్పండి. కుమారుడు తన తండ్రితో చాలా చెడుగా ప్రవర్తించాడు.

కథ చెప్పిన తర్వాత క్రింది **ప్రశ్నలడగండి.**

- కుమారుడు తండ్రిని ఏమివ్వమని అడిగాడు?
- తనకు లభించిన ఆస్తితో కుమారుడేం చేశాడు?
- తన ఆస్తినంతా వ్యర్థంగా ఖర్చు చేసిన తర్వాత కుమారునికేం జరిగింది?
- కుమారుడు తన తండ్రితో ఏం చెప్పాలనుకొన్నాడు?
- తండ్రి కుమారున్ని ఎలా స్వీకరించాడు? అతని పెద్ద కొడుకు తన తమ్ముని పట్ల ఎలా ప్రవర్తించాడు?



- తండ్రి తన పెద్ద కుమారునికి ఏమి వివరించాడు?
- తప్పిపోయిన కుమారుడు వేటిని సంరక్షించే పని చేశాడో ఆ పందుల పటం గీయండి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు పటం గీయడంలో సహాయపడాలి.

- పెద్ద వారికి ఇలా వివరించాలి : మనం దేవునికి ఎంత దూరంగా వెళ్ళినా సరే, దేవుని కృప మనలనెలా చేరుకొంటుందో ఈ పందులు చూపిస్తున్నాయని వివరించాలి. మన మెంత ఘోర పాపాలు చేసినా, వాటి విషయమై పశ్చాత్తాపపడి, తిరిగి చేయకుండా ఆయన దగ్గరికివెళ్ళి క్షమాపణ అడిగినట్లైతే దేవుడు మనలను తప్పక క్షమిస్తాడు.

**2. తప్పిపోయిన కుమారుని కథను పెద్దల ముందు నాటికగా ప్రదర్శించండి.**

- ఆరాధన యొక్క ముఖ్యనాయకున్ని సంప్రదించి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- కథకుడు కథలోని ఒక భాగం చదివిన తర్వాత ఆయా పాత్రలు ధరించేవారు తమ సంభాషణలు చెప్తూ, ఆ వ్యక్తులవలె నటించాలి.
- నాటిక ప్రదర్శన అయిపోగానే పెద్దలనడగడానికి తగిన ప్రశ్నలను పిల్లలు సిద్ధం చేసుకోవాలి.
- నాటికలో ఎవరు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో తడబడకుండా చేసేంత వరకు "రిహార్సల్" చేయాలి.

| | |
|---|---|
| **కథకుడు** | ఇతర నటీనటుల సంభాషణలో చెప్పబడని కథను చదవాలి మధ్యమధ్యలో సంభాషణలు ఉన్న చోట ఆగి నటీనటులు తమ సంభాషణలు చెప్పే వీలు కల్పించండి. |
| **తప్పిపోయిన కుమారుడు** | చిన్న కుమారుడు పలికిన మాటలు పలకాలి. తర్వాత ఏం జరిగిందో సైగల ద్వారా చూపించాలి. |
| **తండ్రి** | తండ్రి పలికిన మాటలు పలకాలి. |
| **పెద్ద కుమారుడు** | చిన్న కుమారుడు తిరిగి వచ్చినప్పుడు పెద్దకుమారుడన్న మాటలు పలకాలి. |
| **సేవకుడు** | తండ్రి చెప్పిన పనులు చేస్తున్నట్టు నటించాలి. అంటే దూడను పట్టుకోవడం, వధించడం మొదలైనవి. |
| **దూడ** | నాటిక సరదాగా ఉండేలా చేయాలనుకొంటే ఇద్దరు పిల్లలు వంగి నిలబడితే వారిమీద ఒక దుప్పటి కప్పాలి వారు దూడలాగా నడవాలి. |
| **పెద్ద కుమారుడు** | ఇంట్లో జరుగుతున్న సంబరం చూసి పలికిన మాటలు చెప్పాలి. |
| **చెడ్డ స్నేహితులు** | సరిపోయినంతమంది పిల్లలుంటే, వారిలో కొంతమంది చెడ్డ స్నేహితులుగా నటించాలి. చిన్న కుమారుడు తన ఆస్తినంతా వ్యర్థంగా ఖర్చుపెట్టడానికి వారు అతన్ని ప్రేరేపించాలి. |



**3. కవిత : (కీర్తన 103:2, 3, 4 మరియు 11 వచనాలు)**

- ఇద్దరు పిల్లలు రెండు భాగాలు చెప్పాలి.
- పిల్లలు ఈ కవితను పెద్దల కొరకు చెప్పవచ్చు.

**భాగం 1**

నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము
    ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము
ఆయన నీ దోషములన్నింటిని క్షమించువాడు
    నీ సంకటములన్నింటిని కుదుర్చువాడు

**భాగం 2**

సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు.
    కరుణా కటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు.
తండ్రి తన కుమారుల యెడల జాలిపడునట్లు
    యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును.

**4. కంఠత వాక్యం :** ఎఫెసి 2:8-9.

**5. ప్రార్థన :**

దేవా మా జీవితాలు పాపంతో నిండి ఉన్నాయి. నీవు లేకుంటే మేము నాశనమైపోతాం.
మేము చేసిన చెడ్డ పనులను క్షమించినందుకు వందనాలు.
మేము నీ నుండి వెనుదిరిగి నీకు దూరమైనప్పుడు మమ్మల్ని తిరిగి పిలిచి, స్వీకరించినందుకు వందనాలు.
మేము వెనుదిరిగి నీ యొద్దకు వచ్చినప్పుడు నీవు సంతోషిస్తావు గనుక మాకెంతో ఆనందం కలుగుతుంది.
యేసు ప్రశస్త నామంలో ఈ ప్రార్థన అడిగి వేడుకొంటున్నాం. ఆమెన్.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net